
2 లో..



## చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన వర్షాలు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి



బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు : 14

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**రామన్నపేట అక్టోబర్ (28 ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అనధికారికంగా విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. మంగళవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు.విధులకు అనధికార గైర్హాజర్ అయిన ఆయుర్వేదిక్ డాక్టర్ ను సస్పెండ్ చేస్తూ మిగతా వైద్యులకు షోకాస్ నోటీసులు జారీ చేనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి లో వార్డులను కలియ తిరిగారు, వార్డులను, పరిస రాలను, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆ దేశించారు. వైద్యులు అందరూ రోజు విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవు అనిహెచ్చరించారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షం నీరు నిలువ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ చిన్ను నాయక్, తాసిల్దార్ లాల్ బహదూర్, వైద్యులు ( పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

**విద్యార్థుల ప్రతిభకు ఫిదా**
**విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంస**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

పేజీ 2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం

**రామన్నపేట,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



గంగుల వెంకటరాజి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్,ఎండి రెహాన్, కూనూరు సాయికుమార్,ఎర్ర శేఖర్ గౌడ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు.

# చెరువుల కింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## చెరువులను పరిశీలించిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

2 లో..





# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

2 లో..

**సందర్భంగా మెగా రక్తదాన శిబిరం**
**రక్తదాన శిబిరాను ప్రారంభించిన ఏసీపీ మధుసూదన్ రెడ్డి**

# చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన వర్షాలు

### తుఫాన్ ప్రభావంతో నేలకొ రిగిన వరి పొలాలు

### ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

**పాలకవీడు, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలంలో ని పలు ప్రాంతాలలో మంగళవారం రోజున మౌంతా తుఫాన్ ప్రభావంతో చేతకి వచ్చిన వరి పంట నేలకు వరగి నీటిలో మునుగుతున్నది. రైతు అరుగాలం పండించిన పంట తీరా చేతికొచ్చే సమయాన నేలాపాలు కావటంతో రైతన్నలు కన్నీటి పర్యంత మవుతున్నారు.వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు అన్ని గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టపోయిన రైతులు, పంటల వివరాలు సేకరించి వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మరో రెండు రోజుల పాటు ఉన్న ఈ తుఫాన్ ప్రభావంతో ఈనష్టం ఇంకా ఎక్కువ అయ్యో అవకాశం ఉన్నది. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి పంటల నష్టాలను అంచనా వేసి, కౌలు రైతులు, రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఎకరానికి కనీసం 20వేల రూపాయలు నష్ట పరిహారం ప్రభుత్వం నుండి ఇచ్చేలా అధికారులు ప్రయత్నించాలని ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

### రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఏసీపీ మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి ) : రక్తదానం మరొకరికి ప్రాణదానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ను ఏసీపీ మధుసూదన్ రెడ్డి ప్రారంభించి తాను కూడా రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రక్తం దానం చేయడం వల్ల ఆపద సమయంలో ఎన్నో పేద కుటుంబాలకు మేలు



జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాములు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, ఎస్ఐ లు కే యాదగిరి, సిహెచ్ రమేష్, అజయ్ భార్గవ్, కె ఉపేందర్ రెడ్డి, ఎస్ కృష్ణమాల్, డి నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏఎస్ఐ లు శ్రీనివాస్, జానయ్య, కరుణాకర్, సివిల్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బందితో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించి తమ బాధ్యతగా భావించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చౌటుప్పల్ పోలీస్ శాఖ తరపున ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధ్యాయుడిగా పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

### విద్యార్థుల ప్రతిభకు ఫిదా

### విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంస

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):**

ఆయనకు చదవంటే ప్రాణం విద్యార్థులు అంటే ఇష్టం ఆయన జిల్లాకే బాస్ అయితేనెం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు.ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందడు.చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు.ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యపేట జిల్లా,జాజిరెడ్డిగూడెం మండలం,రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు.వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు.అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు.ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు.విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం,చక్కగా రాయడం,మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి.ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది.ఎప్పటికీ ఇలాగే బోధించండి మంచి పేరు తెచ్చుకోండి అని ఉపాధ్యాయులు ధర్మయ్య,నీరజ,సుధారాణి,వెంకన్న లను అభినందించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ మోహన్ బాబు,డి ఎం రాము,తహసీల్దార్ శ్రీకాంత్,ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయనీలు నీరజ,సుధారాణి, వెంకన్న పాల్గొన్నారు.

# చెరువుల కింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చెరువులను పరిశీలించిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం, ఖైతాపురం, లక్కారం పెద్ద చెరువు, చౌటుప్పల్ ఊర చెరువులను మంగళవారం చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి వెలమ శేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లక్కారం చెరువు అలుగు పోయటం మండల ప్రజలకు, రైతులకు సంతోషకరమని అన్నారు, ఇంకా రెండు రోజులు తుపాను ప్రభావం ఉందని, వర్షాలు పడే అవకాశం ఉందని చౌటుప్పల్ ఊర చెరువు క్రింద ఉన్న నివాస గృహాల ప్రజలు వ్యాపారస్తులు ముందస్తుగా అపమత్రంగా ఉండాలని సూచించారు, అధికారులు కూడా చెరువులను పర్యవేక్షిస్తూ అందుబాటులో ఉండాలన్నారు.



# వర్షాలతో రైతులు ధాన్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వలిగొండ అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యం తడవకుండా కవర్లు కప్పివేసి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు నిల్వచేసిన ధాన్యం పట్ల తడిసిపోకుండా అప్రమత్తంగా ఉండాలని,నాణ్యత ప్రమాణాలు పాటించించాలని రైతులకు సూచించారు.ఆరబెట్టిన ధాన్యం మ్యాచర్ 17% రాగానే వెంటనే తుకాలు వేసి ధాన్యాన్ని రైతు వివరాలు ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే రైస్ మిల్లులకు ఎగుమతి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఐ పి ఓ పాల్గొన్నారు.

# సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలు గాంధీ పార్క్ పాత పోస్ట్ ఆఫీస్ భవనంలో వినియోగదారులు సబ్ పోస్టల్ సేవలను ఉపయోగించుకోవాలి

### సబ్ పోస్ట్మాస్టర్ రవీందర్ రెడ్డి



**నాగార్జునసాగర్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**

పైలాన్ కాలనీలోని పవర్ హౌస్ హాస్టల్ సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలను గాంధీ బజారు పాత పోస్ట్ ఆఫీస్ భవనంలో కి మార్చి వినియోగ దారులకు సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లుగా సబ్ పోస్ట్మాస్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు జన్కో కాలనీలో పవర్ హౌస్ సబ్ పోస్ట్ఆఫీస్ ను వినియోగదారుల సౌకర్యార్థం గాంధీ బజార్ లోని పాత పోస్ట్ ఆఫీస్ భవనంలోకి మార్చి వినియోగదారు లకు పోస్టల్ సేవలు అన్ని కూడా అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు గత వారం రోజుల నుండి ఈ సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉంచామన్నారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలు మొత్తం కూడా ప్రజలకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు వినియోగ దారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకో వాలని ఆయన కోరారు,

# డిసిసి అధ్యక్షుడుగా గిరిజనులకు అవకాశం ఇవ్వాలి

**మఠంపల్లి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి)**



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పదవిని లంబాడీలకు కేటాయించాలని హైకోర్టు అడ్వకేట్ సామాజిక తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ భూక్య కృష్ణ నాయక్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన హుజూర్నగర్,కోదాడ,సూర్యాపేట,తుంగతుర్తిలలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన లంబాడీలకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ గుర్తించి డిసిసి పదవిని ఇవ్వాలని తెలియజేశారు.సూర్యాపేట జిల్లాలో లంబాడీలు ఓటు బ్యాంకుగా మాత్రమే ఉన్నారని ముఖ్యమైన పదవులలో లంబాడీలకు మొండి చేయి చూపిస్తున్నారని,డిసిసి పదవి లంబాడీలకు ఇచ్చి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక హుజూర్నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని లంబాడీలకు డిసిసి పదవి ఇచ్చే విధంగా డిసిసి ఎన్నిక కమిటీ పరిశీలకులకు సూచించాలని తెలియజేశారు.

# లక్ష్మి నరసింహ స్వామి నామస్మరణతో 26వ సంకల్పిత పాదయాత్ర

**మఠంపల్లి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి)**

దివంగత శ్రీమాన్ ముక్కూరు లక్ష్మీనరసింహచారియార్ స్వామి వారిచే సంకల్పించబడిన పాదయాత్రలో భాగముగ 26వ సంకల్పిత పాదయాత్రను శ్రీమాన్ ముక్కూర్ శ్రీనివాసన్ చే శ్రీ శుభకృత్ నామ సంవత్సర కార్తీక శుద్ద సప్తమి పూర్వాషాఢ నక్షత్రమున మంగళవారం ఉదయం 5-00 గంటలకు కోదాడ పట్టణము, శ్రీ మేళ్ళచెర్వు కాశీనాథం గృహము నుండి ప్రారంభించబడి సాయంత్రం వరకు మట్టపల్లి మహాక్షేత్రమునకు పాదయాత్ర కొనసాగించుటకు దైవజ్ఞులచే సంకల్పించిబడింది.ఈ పాదయాత్రలో పాల్గొనుటకై చెన్నై (మద్రాసు) నగరము నుండి శ్రీమాన్ ముక్కూర్ శ్రీనివాసన్ స్వామి వారు పీఠయుక్తముగా మంగళవారం తెల్లవారు రూామున 4-00గంటలకు కోదాడ పట్టణమునకు వచ్చారు.ఈ యాత్రకు అనుబంధముగా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి క్షేత్రమునందు దీక్షలు తీసుకున్న స్వాములు,భక్తులు భజనలు,శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నామస్మరణతో సంకీర్తనలతో పీఠము వెంట వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేశారు.ఈ పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు,స్వాములకు శ్రీ గంజి రాములు-కమలమ్మ దంపతులు (శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్) హుజూర్నగర్ వారిచే శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దీక్షిత్ నగర్, హుజూర్నగర్ నందు అల్పాహారం ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం భోజనం వసతి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం,మఠంపల్లి నందు దాతలచే భోజన ఏర్పాట్లు చేశారు.



# పోచంపల్లిలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు.. సైకిల్ ర్యాలీ - ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 28 ( ప్రజాజ్యోతి )**



పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలు, పోలీసుల విధుల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి,చట్టం అందరికీ సమానమేనని, ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, యాదగిరి, కానిస్టేబుల్ నరేష్, సాయి కుమార్, శరీఫ్, సరస్వతి, సోని, స్వర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్

**రామన్నపేట అక్టోబర్ ప్రజా జ్యోతి**



టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారులు కృషి చేశారు వారికి ఇండ్ల స్థలాలు పింఛన్లు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల త్యాగాలను పర్వద్దని నిక్సాన్ అయినా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని తనవంతు ప్రయత్నం చేయాలని వినతి పత్రంలో కోరారు అదే ఆలోచన చేస్తున్నామని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరణ ఇచ్చారు

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**





మునగాల అక్టోబర్ 28 ప్రజాజ్యోతి

మునగాల గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రత పై వచ్చిన ఫిర్యాదు పై పరిశీలన చేసి రాళ్ల బావి కాలనీ దగ్గర ఉన్న కాలువని పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించిన అధికారులు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇండ్లలోని చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఇంటిలోనే చెత్తబుట్టలు ఏర్పాటు చేసుకొని గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు దానిలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్ ,ఇరిగేషన్ ఏఈ వినయ్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ

**వలిగొండ అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని లోతుకుంటలోని కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ వసతి గృహం, మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ ( పంచాయతీ రాజ్ ) భాస్కర్ రావు ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భముగా వసతి గృహంలో విద్యార్థులను వారి





సమస్యలపై ఆహార నాణ్యత, తరగతి గదుల పరిశుభ్రత, వసతి గృహం పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీ సమస్యలపై ఆరతీశారు.విద్యార్థులకు కోతుల బెడద అధికంగా ఉందని, మూత్రశాలకు తలుపులు లేవని, మంచినీరు సరిగా సరఫరా కావడం లేదని, స్నాక్స్ 3 రోజులుగా అందడం లేదని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియ పర్చాలని, విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించాలని వారికి తెలిపారు.ఇంచార్జి వార్డెన్ ను సమస్యలపై అడగటంతో ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నాకు సంబంధంలేదని అన్నారని తెలిపారు.వసతి గృహంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్థంగా ఉందని తెలుపడంతో విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.విద్యార్థుల సమస్యలపై కస్తూరిబా పాఠశాలలో రికార్డులు పరిశీలించి విద్యార్థులపై దురుసు ప్రవర్తిస్తున్న ఎస్ ఓ ను మందలించారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రికి ఓ పి పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని, రోగులకు సరిపడా మందులు నిల్వ ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలక్టర్ కృతిక, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపల్ శేఖర్, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ దుర్గా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటమ్మ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి



**అడ్డగూడూరుఅక్టోబర్28 (ప్రజా జ్యోతి).:.**

అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన మారోజు వెంకటమ్మ ఈ రోజు అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు విషయం తెలుసుకున్న మాజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి వెంకటమ్మ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల బిసి సెల్ మండల అధ్యక్షుడు కడారి సైదులు, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,నాయకులు వెంకటయ్య, డాక్టర్"నాగయ్య, రాములు వీరయ్య,శ్రీను,మల ్లయ్య,కన్నేబోయిన సురేష్, యాదగిరి,రమేష్,గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**గుండాల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):**

గుండాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అధ్యర్యంలో మోడల్ స్కూల్, కస్తూరి స్కూల్ బాలుర బి సి హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి చేతులు శుభ్రంగా కడుక్కొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు పోగాకు గుట్కా పాన్ మసాలా హుక్కా గంజాయి సిగరెట్ లకు దూరంగా ఉండాలని ఇటీవల కాలంలో పదిమంది గుంపు అయినచోట గంజాయి



బ్యాచ్ పహారా కాస్తుందని దానికి దూరంగా ఉండాలని అన్నారు విద్యార్థుల ప్రవర్తనలో ఎలాంటి మార్పులు కనబడన కొత్త వ్యక్తులతో పరిచయాలు వారి యొక్క చెడు అలవాట్లకు మీరు బానిస అయ్యే అవకాశం ఉందని వాటికి దూరంగా ఉండాలని అన్నారు ప్రతినిత్యం మనం వాడే ఉప్పు అధిక మొత్తంలో వాడనట్లయితే మన ఆరోగ్య క్షీణిస్తుందని అయోడిన్ ఉప్పుని వాడుకోవాలని అన్నారు ఇటీవల యువత మద్యం మత్తు పానీయాలు ఇతర వాటికి పూర్తిగా బానిసవుతున్నారని వాటికి దూరంగా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాము కస్తూర్బా ఎస్ఓ విజయలక్ష్మి గుండాల బిసి హాస్టల్ వార్డెన్ కిరణ్ పి హెచ్ సి సి హెచ్ ఓ వెంకటేష్ ఏ రాజేశ్వరి సిహెచ్ యమునా బి నవనీత ఆశ వర్కర్ సుజాత పాల్గొన్నారు.



# 255 సర్వే నెంబర్ లో కబ్జాలో ఉన్న కుమ్మర్లకు పట్టాలివ్వాలి

## టి ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం డిమాండ్

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ లో ఎన్నో ఏండ్లుగా సాగు చేస్తూ కబ్జాలో ఉన్న కుమ్మరి వృత్తిదారులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ కుమ్మరి వృత్తుదారులు అనేక ఏళ్లుగా ఈ ప్రభుత్వ భూమిలో రాళ్ల



రప్పలు ఏరి వేసి చదును చేసి సాగు చేసుకుంటున్నారని వివరించారు. అలాంటి భూమిని ప్రభుత్వం ఇటీవల పోలీస్ బెటాలియన్ ఇవ్వడానికి సన్నాహాలు చేయడం సరి అయింది కాదన్నారు. వెంటనే ఆ భూమిలో కబ్జాలో ఉన్న కుమ్మరి వృత్తిదారులందరికీ ప్రభుత్వం పట్టాలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, తెలంగాణ కుమార సంగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి చెలివేరు శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేశం, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీ అధ్యక్షునిగా సిలివేరు సైదులు, ప్రధాన కార్యదర్శిగా చిలివేరు బిక్షపతి, గౌరవాధ్యక్షుడిగా చిలువేరు లారీ బిక్షం, ఉపాధ్యక్షులుగా చిలువేరు యాదయ్య, నడికుడి నరసింహ, గుడిపల్లి శ్రీను, కార్యదర్శులుగా మిడిదొడ్డి మహేష్, చిలివేరు స్వామి, వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు గా చిలువేరు లింగస్వామి లు ఎన్నికయ్యారు. సమావేశంలో మండలములోని కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మడ్డి అంజిబాబు



పెన్ పహాడ్ మండలం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్ లో సోమవారం జరిగిన కల్లుగీత కార్మిక సంఘం నాల్గవ మహాసభ లో రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మడ్డి అంజిబాబు పెన్ పహాడ్ మండలం చీదేళ్ళ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇతను సంఘం కోసం నిరంతరం పనిచేస్తూ వారికి సమస్యలపై పోరాడుతూ నిరంతరం కృషి చేస్తూ ఉండేవాడునీ ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి. రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు 52 మంది జిల్లా కమిటీ సభ్యులుతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధిస్తామని గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా, పెన్షన్స్, బైకులు, సేఫ్టీమోకులు ఇవ్వాలని తమ శక్తి వంచన లేకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నాకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘం, సంఘం నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కామ్రేడ్ చిల్లంచర్ల హరికిషన్ ప్రధమ వర్ధంతి





మునగాల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):%-

మునగాల మండల కేంద్రానికి చెందిన సిపిఐ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్ దివంగత చిల్లంచర్ల హరి కిషన్ ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరికిషన్ సోదరులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధికి, జర్నలిస్టుగా సమాజ సేవ చేయడానికి హరికిషన్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ సోదరులు కందిబండ సత్యనారాయణ, చిల్లం చర్ల ప్రభాకర్ , చిల్లంచర్ల బాబు, బిఆర్ఎస్ సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, గన్నారపు వెంకన్న, నారగాని వెంకన్న, జర్నలిస్టులు నరసింహారావు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా ఏ. భీమ్ సింగ్



నాగారం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.

నాగారం మండల నూతన ఎంపీడీవో గా ఏ. బీమ్ సింగ్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన గతం లో తిరుమలగిరి ఎంపీవో గా విధులు నిర్వహించిన బదిలీ పై నాగారం వచ్చారు. ఇక్కడ పనిచేసిన మారయ్య హైదరాబాదు కు బదిలీ పై వెళ్ళారు.

# డప్పు కొడుతూ... గడపగడపకు కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ జూబ్లీహిల్స్ లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ విస్తృత ప్రచారం





మిర్యాలగూడ, అక్టోబర్ 28,( ప్రజాజ్యోతి ):

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడ డివిజన్ ఇంచార్జ్ గా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి తో కలిసి మంగళవారం ముమ్మర ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కదం తొక్కుతూ, డప్పుతో వాయిస్తూ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇడ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనం అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల ని కోరారు.

## జిల్లెపల్లి నెహ్రూ కుటుంబానికి ఆర్థిక సహాయం



మునగాల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):%-

మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లపల్లి నెహ్రు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అని సిపిఎం పార్టీ నాయకుడు గోపిని రామిరెడ్డి అన్నారు. రామిరెడ్డి వారి కుటుంబానికి దిశ దిన కర్మాలకు కింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపి రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ2006లో సిపిఎం పార్టీ పదవ వార్డ్ మెంబర్ గా ఎన్నికై పార్టీని బలోపేతం చేసినటువంటి జిల్లేపల్లి నెహ్రు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలు ఉంటాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాతంగి వెంకన్న, మాతంగి విజయ్, కోట వెంకన్న( లడ్డు),కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు, పదో వార్డ్ మాజీ వార్డ్ ఎలక్టర్ జిల్లేపల్లి బాలకృష్ణ , కోట వెంకన్న ,జిల్లపల్లి వెంకటయ్య ,కోట ప్రవీణ్, ఆదూరి శివ, నెహ్రూ కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు

# నవంబరు ఒకటి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన జయప్రదం చేయండి - ఎర్ర సాని గోపాల్ మాదిగ

నార్కట్ పల్లి అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి ):

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ ఒకటవ తారీకున జరిగే హైదరాబాద్ తారీకున జరిగే దళితుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని మంగళవారం మండల పరిధిలోని జరిగిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంగాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోపాల్ మాట్లాడుతూ.. భారతదేశానికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లాంటి ఆ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై చట్టపరంగా ఎలాంటి శిక్షణ నేటి వరకు తీసుకుపోవడానికి ఖండిస్తూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంపై హైదరాబాద్ వైపు చూసే విధంగా నవంబర్ ఒకటిన లక్షలాది పందితో హైదరాబాదులో చేపట్టే ఆత్మగౌరవ ప్రదర్శనకు నార్కట్పల్లి మండలం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు తమ జాతి ప్రజలను పెద్ద ఎత్తున హైదరాబాదులో జరిగే సభకు ప్రజలను తరలించి వి ప్రజలనుజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు ఆదిమల్ల యాదగిరి మాదిగ, చింత సైదులు మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రకంటి ఈశ్వర్, మంకాల శీను, వేణు, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# డైట్ మెనూ పకడ్బందీగా అమలు చేయాలి





## తూప్రాన్ పేటలో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేసిన జడ్పీ సీఈవో శోభారాణి

**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి ) :**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని జెడ్పి సీఈవో శోభ రాణి అన్నారు చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ ను, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. హాస్టల్లో రికార్డులు, వంట గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లతో కోఆర్డినేట్ చేసుకుని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నేస్తం స్వచ్ఛంద సంస్థకు సేవ రత్న అవార్డు



**నార్కట్ పల్లి, అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):**

నేస్తం స్వచ్ఛంద సంస్థకు సాహితీ రత్న చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఫౌండేషన్ వారు హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో సేవ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి.జి లింగం గౌడ్ కు సేవరత్న అవార్డును తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనా చారి, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా టీజీ లింగం గౌడ్ మాట్లాడుతూ నేస్తం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలకు గాను అవార్డు ప్రకటించిన చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కుల , జనన, మరణ, ఆదాయ, ఇతరత్ర ధ్రువపత్రాలు సకాలంలో అందజేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**రామన్నపేట అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**

రామన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో జనన, మరణాల, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల, భూ భారతి, బియాండ్ ఎస్ ఎల్ ఏ కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో పెడితే క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన జీపీఓ లకు ఆర్.ఐ లు ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు .మం



డలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. బిఎల్ఓ లు చేస్తున్న ఓటర్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.



# అంతరించిపోతున్న కళల ను ఆదరించండి.

**రామన్నపేట అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.**

ప్రపంచ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న బుర్ర కథ కళాకారుల కళ్లెం సాయిలు పార్వతమ్మ సామాజిక కార్యకర్త నోముల యాదగిరి సత్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో నాటి కలలపై ఆధారపడుతూ గ్రామాలలో సార్థకాన్ల రూపంలో తాంబూర దీన్నీసా అంజలి లాంటి వాయిద్యాలతో గత 50 సంవత్సరాల నుండి అనేక రకాల కళలతో ప్రజలను ఆకట్టుకునే కథలతో కూటగడుపుకున్న సంఘటనలు కోకోల్లలని ఆనాటి జానపద, వృత్తి కలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేస్తూ నాటి



కలలను బతికించుకోవడం కోసం అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భాన్ని గుర్తు చేస్తూ వృత్తి కళలతో ఆధారపడిన కుటుంబాన్ని సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.ఆర్టిఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మ నీల ,ధర్మానందన్ , సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నెబోయిన నరసింహ, సుర్వి శివ, నోముల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో యువత మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి ..ఎంపీడీవో, ఎంఈఓ

**మునగాల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):-**

మునగాల మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు ఆయా గ్రామాల యువత కృషి చేయాలని మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. మునగాల మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మునగాల గ్రామానికి చెందిన గడ్డం వినోద్ అతని బృందం సహాయ సహకారాలతో పాఠశాల గ్రౌండును చదును చేసి ఆకర్షణీయంగా తయారు చేసి ఆదర్శంగా నిలిచారు.ఇతని యొక్క సేవలను ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ పి.నాగమణి గడ్డం వినోద్ మరియు అతని బృందాన్ని అభినందిస్తూ గడ్డం వినోద్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సహ ఉపాధ్యాయురాలు జె. స్వాతి ,నాగలక్ష్మి, పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు





**రామన్నపేట అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, తంబాకు వంటివి వాడకూడదని, చెడు వ్యసనాలు బారిన పడకూడదని, హెచ్ ఈ ఓ జి గోపాల్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల కలిగే క్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధ మైన సంభవిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు అలవాటు కావొద్దని, మాదాక ద్రవ్యలకు అలవాటు కావద్దని తెలియచేసి, ప్రతిజ్ఞ చేయించడమైనది. మరియు అయిడిన్ లోపం వలన థైరాయిడు, గొయిటర్, బుద్ధివ గాంద్యం, ఎదుగుదల లోపిస్తొసి అని అందరూ అయోడిజడ్ సాల్ట్, ఉదయించే సూర్యుని గుర్తు ఉన్న ఉప్పును వాడవాలెనని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రిన్సిపాల్ జాదగీశు లెక్చర్స్, ఏఎన్ఎం మంజుల, సాదియా తదితరులు పాల్గొన్నారు.

# నూతన సోషలిస్ట్ సామాజిక వ్యవస్థను నెలకొల్పటం భారతకమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

**–సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్**

**హుజూర్ నగర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):**

నూతన సోషలిస్ట్ సామాజిక వ్యవస్థను నెలకొల్పటమే భారతకమ్యూనిస్టు పార్టీ లక్ష్యం అని సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మడిపల్లి మనోజ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో కంబాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క 100 సంవత్సరాల పోరాట చరిత్రను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ అని భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం పురాతన ఫ్యూడల్ సామాజిక వ్యవస్థను రూపుమాపి, దాని స్థానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని అన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ 100 వసంతాల ఉత్సవాల ముగింపు బహిరంగ సభ ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగుతుందని ఆ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మూడం ధనరాజు రెడ్డి, రైతు సంఘం నాయకులు వాసుదేవరావు, మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, పడిగపాటి సైదిరెడ్డి, చింతకాయల కనకయ్య, కామల్ల ఆనంద్, రాణప్పంగు శ్యామ్ సన్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు,ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

## – బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్

**మిర్యాలగూడ, అక్టోబర్ 28,( ప్రజాజ్యోతి ):**

బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాజకీయాలకే పరిమితమై విద్యార్థుల భవిష్యత్ తోటి చెలగాటమాడు తోందన్నారు. విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశు ద్ధి ఉన్న తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్లని విడుదల చేసి విద్యార్థులని చదువుకు దూరం కాకుండా చూడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు వెంటనే చెల్లించాలడంతో పాటు ఇంజినీరింగ్ పి.జి డిగ్రీ ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బిసి,ఈబీసీ , విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు రూ.1500 నుండి 3 వేలకు, పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 1100 నుంచి 2 వేలకు పెంచాలన్నారు. కాలేజి విద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలనీ బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాటశాలలతో పాటు 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా నాయకులు అనంత నాగరాజ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గాధగోని మహేష్ గౌడ్ , సురేష ,గణేష్ ,నాగేందర్ ,మహేందర్,పృథ్వీరాజ్ ,యాదవ్ ,సుంకరబోయిన మల్లేష్ యాదవ్ ,జక్కల సతీష్, తదితరులు పాల్గొన్నారు.




# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.

**రామన్నపేట అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని తనికి చేసిన జిల్లా కలెక్టర జనన మరణాల, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల బియాండ్ ఎస్ ఎల్ ఏ కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు.ధ్రువీకరణ



పత్రాలు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో పూర్తి చేయాలి పెండింగ్ లో పెడితే క్రమ శిక్షణ చర్యలు తప్పవు.కొత్తగా వచ్చిన జీపీఓ లకు ఆర్ ఐ లు ట్రైనింగ్ ఇవ్వాలి. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు బిఎల్ఓ లు చేస్తున్న ఓటర్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను పరిశీలించారు.

# ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని యూ టర్న్ మూసి వేయించిన సిఐ ఆధునిక హంగులతో.... పోలీస్ స్టేషన్లు...

- నేడు గరిడేపల్లికి ఎస్పి రాక...
- ఆధునిక హంగులతో గరిడేపల్లి పోలీస్ స్టేషన్
- పనులను పరిశీలించిన సీఐ చరమందరాజు
- సర్కిల్ పరిధిలో 200 సీసీ కెమెరాలు

**గరిడేపల్లి,అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి):**

మంగళవారం రాత్రి సిఐ చరమందరాజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో జరుగుతున్న ఆధునికరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లను క్రైమ్ రేట్ తగ్గే విధంగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలకు అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల శివారులో సుమారు 200 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 57 కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాలతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలను నివారించే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న యూటర్న్ మూసి వేయటం జరిగిందన్నారు.ఈ యూటర్న్ వద్ద ఇటీవల అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుని కొంతమంది చనిపోయారని ఆయన గుర్తు చేశారు.మండలంలో మూడు ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించామని అత్యధికంగా ప్రమాదాలు జరిగిన ప్రాంతాన్ని హాట్ స్పాట్ గా చూస్తామని ఆయన తెలిపారు.ఈ మూడు హాట్ స్పాట్ ల ప్రాంతాల్లో స్టాపర్స్తో




జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిసి కెమెరాలతో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో నేరాలను నియంత్రించి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు ఎస్ఐ చలికంటి నరేష్ కృషి చేశారని తెలిపారు.పోలీస్ స్టేషన్లో అదనంగా రెండు ప్రత్యేక రూములను ఏర్పాటు చేయడమే గాక, స్టేషన్ ఆవరణలోని గ్రౌండ్ ను ప్రత్యేకంగా స్టేషన్కు వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా రూపొందించినట్లు తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ను బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిపారు.నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు చేపడుతున్న వివిధ పనులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. అధికారులు ఉద్యోగాల నిమిత్తం పోలీస్ స్టేషన్లకు వస్తారని కొన్ని నెలల తర్వాత బదిలీపై వెళ్తారని,పోలీస్ స్టేషన్ మాత్రం ఆ మండల ప్రజలకు శాశ్వతమైనదని తెలుసుకోవాలన్నారు.ప్రజల రక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు, నిర్ణయాలకు ఆయా మండల ప్రజలు దాతలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):**

నా ఊరు నా మట్టి తనను కవిగా తయారుచేసిందనిశ్వాస నా మట్టి వాసన అని కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్ అని తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ సెమినార్ హాల్లో సభాధ్యక్షులు మీలా మహదేవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మన వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా సకల బంధాల జీవనమాధుర్యం గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. కవిత్వాన్ని ఇచ్చింది ఊరని, నా ఊర్కు నా మట్టికి పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత గాన గాత్రం పునః ఆవిష్కరణ అవసరం అనిపించిందని దీనిలో తాజాగా ఉండే కవితలు నేటి సమాజాన్ని మేల్కొల్పడానికి చైతన్య పరచడానికి, ఎంతో ఉపకరిస్తుందని పండితులకు కవిప్రియులకు చేరువయ్యేది గానగాత్రమనితెలిపారు. కవి హృదయాన్ని ఆవిష్కరించగల వ్యక్తి వివాదరహితుడు అందమైన కవిత్వం, కవిత్వానికి నిలువెత్తు రూపం, సామాన్యుడి పక్షం పెద్దిరెడ్డి గణేష్ కే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా మనవికాస వేదిక అధ్యక్షులు, పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ నాన్న ఎందుకో వెనకబడ్డాడు రచయిత ప్రకాష్ నాయుడు రచించిన కవిత ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ద్వారా ఆదరణ పొందటం గొప్ప శుభ పరిణామమని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కవులు, కళాభిమానులు, మేధావులు హాజరు కావడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత ప్రకాష్ నాయుడు,పెరుమాళ్ల ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి రాజా, గండూరి శంకర్, తోట శ్యామ్, కక్కిరేణి చంద్రశేఖర్, అప్పం శ్రీనివాసరావు,బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్ కుమార్,బొలిశెట్టి మధు, జీవి, చిట్టిపాక వీరయ్య, గెల్లి అంజలి ప్రసాద్, కవితా ప్రియులు, సుధా బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నవంబర్ 1 న హైదరాబాద్ లో లక్షలాది మంది దళితులతో ఆత్మగౌరవ ర్యాలీ

## ఎమ్ ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ

**నల్గొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)**

దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కె ఎమ్ పి జూనియర్ కళాశాల మరియు వృత్తి విద్య కళాశాలలో ఎం ఆర్ పి ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ..సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 20రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు. కానీ 20 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని



అన్నారు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మలపాక వెంకన్న మాదిగ, మాదిగ లెక్చరర్స్ ఫోరంజిల్లా అధ్యక్షులు జిల్లా నరసింహ ఎమ్ ఎస్ ఐ విద్యార్థులు సాయి కిరణ్ గోపీచంద్ నరేష్ మురళి స్వామి అన్నపూర్ణ శైలజ వాణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పత్తి రైతుల కష్టాలు తీర్చండి

## సి సి ఐ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను తో ప్రత్యేకంగా భేటి మంత్రి కోమటిరెడ్డి

### 8 ,12% తేమ శాతాన్ని పాటించడం అసాధ్యమకాదు

### తేమ శాతాన్ని తక్షణమే 14% వరకు సడలించాలని మంత్రి

### సి సి ఐ చైర్మన్ వ్యక్తిగత శ్రద్ధ వహించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళ వారం ముంబైలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను తో ప్రత్యేకంగా భేటి అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎంఎస్ పి సేకరణ, మరియు రైతులకు తక్షణ ఉపశమనం అందించాల్సిన అవసరాన్ని మంత్రి సీసీఐ చైర్మన్ కు వివరించారు. తెలంగాణతో సహా దక్షిణ భారత రాష్ట్రాలలో అధిక తేమ స్థాయిలు ఉన్న కారణంగా, ప్రస్తుత నిబంధనల ప్రకారం నిర్దేశించిన 8 ,12% తేమ శాతాన్ని పాటించడం అసాధ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, తుఫాను వల్ల పంటలు దెబ్బతిన్నాయి. అందుకే, రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు తేమ శాతాన్ని తక్షణమే 14% వరకు సడలించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి)ని సవరించాలని, అలాగే అన్ని పత్తి పండించే జిల్లాల్లో సి సి ఐ కొనుగోలు కేంద్రాలను విస్తరించి, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలని కోరారు. తెగులు వల్ల నష్టం మరియు అకాల వర్షాలతో నష్టపో యిన రైతులకు ప్రత్యేక ఉపశమన ప్యాకేజీ అందించాలన్నారు. గత సీజన్లలో సేకరించిన పత్తికి సంబంధించి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చే యాలని, మార్కెట్ యార్డ్ స్థాయి లో ఆధునిక తేమ పరీక్షా కేంద్రాల ను ఏర్పాటు చేయాలి. తెలంగాణ రైతులకు న్యాయంజరిగి, వస్త్రసర ఫరాగొలుసు బలోపేతం అయ్యేలా సి సి ఐ చైర్మన్ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభ్యర్థించారు. మంత్రి తన విజ్ఞప్తి లో పేర్కొన్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం తో చర్చించి, సానుకూలం గా పరిష్కరిస్తామని సి సి ఐ చైర్మన్ లలిత్ కుమార్ గుప్తా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి హామీ ఇచ్చారు.మంత్రి వెంట జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం

### ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర

### టీచర్స్ ఎంఎల్సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన

**విజయవాడ,**

ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు. ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్ఐసిని బలిచేస్తున్నారని అన్నారు

# తిరుమలలో మంచు దుప్పటి

### ముసురు కమ్ముకోవడంతో

### భక్తులకు ఇక్కట్లు

**తిరుమల,**

మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు. పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.



# ఎస్ఏ-1 పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

నిడమానూరు, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): మండలంలోని తుమ్మడం,ముకుందాపురంజెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఏ-1 పరీక్షా కేంద్రాలను నిడమానూరు తహశీల్దార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఇ సందర్భంగా నిడమనూరు మండలం తహశీల్దార్ శ్రీ జె కృష్ణయ్య తుమ్మడం, ముకుందాపురం ,జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న ఎస్ఏ వన్ (%ూా% 1)పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సూచనలు సలహాలు చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థిని ,విద్యార్థులకు క్రమశిక్షణ గురించి చదువుల గురించి సంస్కారం గురించి పెద్దలు , తల్లిదండ్రులు గౌరవంగా ఉండాలని సూచనలు చేశారు . ప్రతిరోజు ఆటలు ఆడాలని ఆరోగ్యంగా ఉండాలని ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని శ్రద్ధగా వినాలని ఏరోజు హెూంవర్క్ ఆ రోజే పూర్తి చేసుకోవాలని ఉపాధ్యాయులను గౌరవించాలని తల్లిదండ్రులను ప్రేమించాలని సూచనలు చేశారు మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి మెనూ ప్రకారం భోజనం అందించాలని సుచించారు.శుభ్రత తో భోజనాన్ని వడ్డించాలని టైం ప్రకారం భోజనం అందించాలని సూచనలు చేశారుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్ వెంకన్న , పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు కే నాగజ్యోతి ,ముకుందపురం కార్యదర్శి వెంకట్రావు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

